కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : మంగళవారం, 25 జూన్ 2024
సంపుటి: 14, సంచిక: 81, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## కేరళంగా మారనున్న కేరళ

ఏకగ్రీవంగా ఆమోదించిన అసెంబ్లీ


కేంద్రానికి తీర్మానం పంపిన తరవాత మార్పు

02




## కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

02



# ప్రతిపక్షం ప్రజల... గొంతు వినిపించాలి

**పార్లమెంటులో డ్రామాలు ఆటంకాలు నినాదాలను ప్రజలు కోరుకోవట్లేదు**





ప్రజాస్వామ్య మర్యాదను కాపాడేలా నడుచుకోవాలి

వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతాం

ప్రజల స్వప్నం నెరవేర్చే సంకల్పం తీసుకున్నాము

50 ఏళ్ల క్రితం జరిగిన అత్యయిక పరిస్థితి దేశానికి ఒక మచ్చ

రాజ్యాంగానికి అనుకూలంగా పాలన కొనసాగుతుంది

2047 వికసిత్ భారత్ లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా సాగుతాం

పార్లమెంట్ సమావేశంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ జూన్ 24 (నిఘా న్యూస్):** వికసిత్ భారత్ సంకల్పం, కొత్త లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగుతామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. తమ పదేళ్ల పాలనానుభవం, కొత్త సభ్యుల ఆకాంక్షలు, దేశ ప్రజల ఆశల మేరకు ముందుకు సాగుతామని అన్నారు. మరింత కఠిన శ్రమతో దేశానికి సేవచేస్తానని మోడీ ప్రకటించారు. కొత్త పార్లమెంటు భవనంలో లోక్‌సభ సమావేశాలు సోమవారం ప్రారంభం అయిన సందర్భంగా మోడీ మీడియాతో మాట్లాడారు. లోక్ సభ సభ్యులకు ప్రధాని మోడీ స్వాగతం పలికారు. ఇది చాలా పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు. 140 కోట్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరస్తామని, సామాన్య ప్రజల కలలు సాకారం చేస్తామని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తామన్నారు. మూడోసారి సేవచేసే భాగ్యాన్ని ప్రజలు కల్పించారని, సభ్యులందరినీ కలుపుకొని వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటామని మోడీ వివరించారు. ప్రజలు మా విధానాలను విశ్వసించారని, సరికొత్త విశ్వాసంతో కొత్త సమావేశాలు ప్రారంభిస్తున్నామని, రాజ్యాంగానికి మిగతా2లో..

## 2450 ఎకరాల.. రక్షణ శాఖ భూములను బదలాయించండి

రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం రేవంత్ భేటీ

ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సహకరించాలి

వరంగల్‌లో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు వినతి

మనోహర్ లాల్ ఖట్టర్‌తోనూ భేటీ




*న్యూఢిల్లీ జూన్ 24(నిఘా న్యూస్):* తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఆ పర్యటనలో భాగంగా ఆయన వివిధ కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. రాష్ట్రంలో జరగాల్సిన అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులను సీఎం కలిసి వారికి పలు విజ్ఞప్తులను చేస్తున్నారు. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను సోమవారం సాయంత్రం కలిశారు. అలాగే మిగతా2లో..

## సింగరేణి పరిరక్షణకు మరో ఉద్యమం

టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం



*హైదరాబాద్ జూన్ 24(నిఘా న్యూస్):* ఇందిరా గాంధీ బొగ్గు తవ్వకాలను జాతీయం చేసిందని టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. సింగరేణి ఎంతో మిగతా2లో..



## జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆమ్రపాలి

తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

విద్యుత్ శాఖ కమిషనర్‌గా రొనాల్డ్ రోస్

02

## పార్లమెంటు సభ్యుల ప్రమాణస్వీకారం



కార్యక్రమాలు ప్రారంభించిన ప్రోటెమ్ స్పీకర్ భర్తహరి

తొలుత ప్రమాణం చేసిన ప్రధాని మోదీ

రాహుల్ వయనాడ్‌కు రాజీనామాను ఆమోదించిన స్పీకర్

న్యూఢిల్లీ జూన్ 24 (నిఘా న్యూస్): 18వ లోక్‌సభ తొలి సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి సభ ప్రారంభం కాగానే ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ కార్యక్రమాలను ప్రారంభించారు. సభ్యులు రాజ్యాంగం మేరకు నడుచుకోవాలని సూచించారు. ఎన్నికలన సభ్యుల జాబితాను లోక్‌సభ సెక్రటరీ సభ ముందుంచారు. అలాగే రాహుల్ గాంధీ వయనాడ్‌కు రాజీనామా చేసినట్లు ప్రకటించారు. అనంతరం సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు భర్తృహరితో రాష్ట్రపతిభవన్‌లో ప్రొటెం స్పీకర్‌గా మిగతా2లో..




## మూడు జోన్లుగా తెలంగాణ రాష్ట్రం

మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రాధాన్యత

ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్‌లో మంత్రి శ్రీధర్ బాబు

*హైదరాబాద్ జూన్ 24(నిఘా న్యూస్):* తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో మహిళా పారిశ్రామికవేత్తల పాత్ర ఎంతో కీలకమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్‌లో ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు - సమ్మిళిత అభివృద్ధి' అంశంపై నిర్వహించిన మిగతా2లో..

## టీఎక్స్ ఆసుపత్రికి 50 వేల జరిమానా

ఉప్పల్ డిసి ఆంజనేయులు




**ఉప్పల్ జూన్ 24(నిఘా న్యూస్):** ఉప్పల్‌లోని టిఎక్స్ హాస్పిటల్‌లో సోమవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఇందులో హాస్పటల్ పేషెంట్లకు సప్లై చేయడానికి రోజు ఉపయోగించి కిచెన్‌ను తనిఖీ చేయగా కిచెన్ అపరిశుభ్రంగా ఉండడం, కిచెన్ వెంటిలేషన్ సిస్టం సరిగా లేనందున 50 వేల రూపాయలు జరిమానా విధించారు. వివిధ హెూటల్స్, ఫంక్షన్ హాల్స్ హెూటల్ లను తనిఖీ చేయాలని సంబంధిత పారిశుద్ధ్య విభాగం సెక్షన్ హెడ్ చందన, శానిటరీ ఇన్స్పెక్టర్లని ఆదేశించినారు. ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత పాటించని నిబంధనలను పాటించని హెూటల్స్, హాస్పిటల్స్‌పై చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఆహార మిగతా2లో..

## రాజ్యాంగంపై మోడీ దాడి

అధికారంలోకి వచ్చిన 15 రోజుల్లోనే ఉగ్రదాడులు లీకేజీలు

ప్రభుత్వాన్ని రక్షించుకునే పనిలో ప్రధాని

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు



న్యూఢిల్లీ జూన్ 24(నిఘా న్యూస్): ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి 15 రోజుల్లోనే పరీక్షల్లో అవకతవకలు, ఉగ్రదాడులు వంటివి చోటు చేసుకున్నా యని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాత్రం తన ప్రభుత్వాన్ని కాపాడుకునే పనిలో నిమగ్నమయ్యారని కాంగ్రెస్ అగ్రనేత మిగతా2లో..



## రెండు కోట్ల కోసం... 60 కోట్లు పోగొట్టుకోవడమా..?

శ్రీశైలం హైడల్ జెన్కో నాలుగో యూనిట్ పనులకు త్వరగా టెండర్లు పిలవండి

02

అందరం కలిసి సంపద సృష్టిద్దాం

ఏ సమస్య వచ్చినా వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ హైడల్ జెన్కో సమీక్ష సమావేశంలో భట్టి

## డిప్యూటి సిఎం పవన్‌తో నిర్మాతల భేటీ



**హైదరాబాద్ జూన్ 24 (నిఘా న్యూస్):** చిత్రసీమ సమస్యలపై తదుపరి చర్చిస్తామన్న అల్లు అరవింద్ అమరావతి:ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసిన తెలుగు సినీ నిర్మాతలు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులను సినీ పరిశ్రమ తరఫున అభినందించడానికి అపాయింట్మెంట్ కోరారు. తమ విజ్ఞాపనకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించినట్టు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తెలియచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడతానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో ఉన్న సమస్యలపై పూర్తి స్థాయిలో చర్చించలేదనీ, త్వరలోనే మరోసారి కలిసి చిత్ర పరిశ్రమ సమస్యలు, రాష్ట్రంలో సినీ రంగ విస్తరణకు ఉన్న అవకాశాలపై మిగతా2లో..

## ప్రజల సొమ్ముతో... జగన్ ప్రైవేటు ఆస్తులకు భద్రత

సిఎంగా అసాధారణ భద్రత

ప్యాలెస్‌ల వద్ద భారీగా సెక్యూరిటీ

ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న అక్రమాలు



*అమరావతి జూన్ 24(నిఘా న్యూస్):* వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గతంలో అధికారంలో ఉండగా ఆయన తన భద్రత కోసం తీసుకున్న చర్యలపై ప్రస్తుతం సర్వత్ర ఆసక్తికర చర్చ జరుగుతుంది. ఓ ముఖ్యమంత్రిగా ఆయన అసాధారణ రీతిలో తన భద్రత కోసం చర్యలు తీసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రముఖులను మించిన సెక్యూరిటీని మిగతా2లో..

## ఏపీలోనూ శ్వేత పత్రాల సీజన్

జూలై ఒకటి నుండి ప్రతి ఇంటికి పెరిగిన పెన్షన్

హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరణ


మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీ

గంజాయి నిర్మూలనకు హెూంమత్రితో కమిటీ

ఎపి కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి





**అమరావతి జూన్ 24 (నిఘా న్యూస్):** దాదాపు మూడున్నర గంటల పాటు కొనసాగిన ఎపి కేబినేట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హెల్త్ వర్సిటీకి తిరిగి ఎన్టీర్ పేరును పునరుద్ధరించాలని మిగతా2లో..



అసెంబ్లీ ఎన్నికల ముసాయిదాలోని హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర రైతన్నలకు రెండు లక్షల రుణాన్ని మాఫీ చేస్తానని కేబినెట్ ఆమోదం తెలుపడం పట్ల మల్కాపూర్ యువజన నాయకుడు మన్నె తిరుపతి హర్షం వ్యక్తపరిచారు. క్యాబినెట్ లో రైతు రుణమాఫీ పై తీసుకున్న నిర్ణయం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

*–తుఫాన్, జూన్ 24 (నిఘా న్యూస్):*

## చిన్నగోర్పాడు విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ



**చంద్రగిరి, జూన్ 24 (నిఘా న్యూస్):** పాకాల మండలం చిన్నగోర్పాడు పంచాయతీలో ఉన్న ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం స్థానిక నాయకుల సమక్షంలో స్టూడెంట్ కిట్స్ ను పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ ఆర్.నాని, విశ్వనాథ నాయుడు, చక్రవర్తి, గిరి, యుగంధర్ చౌదరి, విజయ్ కుమార్, స్థానిక నాయకుల చేతుల మీదుగా స్టూడెంట్ కిట్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.ప్రభ విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత



**ఉప్పల్, జూన్ 24 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ డివిజన్ సూర్యనగర్ కాలనీకి సంబంధించిన జి.సంవృత్తి అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని కాంగ్రెస్ పార్టీ మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ తెలియజేయడంతో... అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా రెండు లక్షల 50 వేలు మంజూరు చేయించి, సోమవారం ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న పేద మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని వెల్లడించారు. తన వద్దకు సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తూ సీఎం సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పర్వతాలు బజారు జగన్నాథ్ గౌడ్ విఠల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ కమిటీ అధ్యక్షుడు కోరె సదానందం

- బిరన్న స్వామి దేవస్థాన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- అధ్యక్షునిగా కోరే సదానందం
- ప్రధాన కార్యదర్శిగా కోరే నాగరాజు





**వరంగల్, జూన్ 24 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని కరీమాబాద్ లో సోమవారం శ్రీ బీరన్న స్వామి దేవస్థాన కమిటీ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షునిగా కోరే సదానందం, ప్రధాన కార్యదర్శి కోరే నాగరాజు కోశాధికారి నరిగె లక్ష్మణ్ కుల పెద్దలు దయ్యాల పురుషోత్తం మండల రాజు ఉపాధ్యక్షులు దయ్యాల కృష్ణ సహాయ కార్యదర్శి దయ్యాల సుధాకర్ ముఖ్య సలహాదారులుగా కంకల మల్లేశం కోరే కుమారస్వామి బండారి రాజేశ్వర్ మండల కొమురెల్లి ఆర్గనైజర్స్ నంద నవీన్ గొట్టే సదానందం కుండే క్రాంతి కార్యవర్గ సభ్యులు మురికి రాజు కాటం సతీష్ కంచ తిరుపతి వాసూరి శ్రీనివాస్ కంకల శంకర్ యెమ్మ వేణు అన్న శ్రీనివాస్ మురికి చిన్న రవి బండారి అరవింద్ కొమ్ము రాజు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## బాలసాని సరోజకు కాంగ్రెస్ నివాళులు



**ఇల్లందు, జూన్ 24 (నిఘా న్యూస్):** ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ మడత రమ మాతృమూర్తి స్వర్గీయ బాలసాని సరోజ స్వగృహంలో ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు. అనంతరం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ రమ దంపతులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి దొడ్డ డానియల్. జాఫర్ ఈశ్వర్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహం పునర్నిర్మాణ పనులు ప్రారంభం

### హాజరైన ఉప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ శివారెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జూన్ 24 (నిఘా న్యూస్):** భారత యువజన సంఘం ఆధ్వర్యంలో ఉప్పల్ గ్రామానికి తలమాణికమైన మహాత్మా గాంధీ విగ్రహం పునర్నిర్మాణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. భారత యువజన సంఘం నిధులతో పెడస్టల్ నిర్మాణం పనులు చేపట్టారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత యువజన సంఘం ఉప్పల్ కే తలమానికంగా నిలుస్తుంది అన్నారు. భారత యువజన సంఘం చేపట్టే పనులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత యువజన సంఘం అధ్యక్షులు బజార్ అర్జున్ గౌడ్, గ్రామ పెద్దలు మేకల శివారెడ్డి, దుబ్బా నరసింహారెడ్డి, బజార్ జగన్నాథ్ గౌడ్, మేకల హనుమంత్ రెడ్డి, బజార్ మురళీకృష్ణ గౌడ్, సల్ల రాజిరెడ్డి, సల్ల వీరారెడ్డి, ఎండీ మున్నా, అర్జున్ రెడ్డి, ముష్యం శ్రీనివాస్, పల్లె రాజ్‌కుమార్ గౌడ్ రాజవర్ధన్ గుప్తా, సుధాకర్ శెట్టి, రంగ భాస్కర్, మేకల మధుసూధన్ రెడ్డి, ఏసూరి యాదగిరి, జెట్టా కిషోర్, ఆకుల మహేందర్, బన్నాల ప్రవీణ్ కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, శ్రవణ్, బుచ్చిరెడ్డి, చంద్రకాంత్, హరికృష్ణ, లింగాల ఐలేష్, జి.ఐలేష్, సంఘం గవర్నింగ్ సభ్యులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జలమండలి ప్రజావాణిలో 15 ఫిర్యాదులు

### బీరప్ప గడ్డ డివిజన్ జి.ఎం పి సంతోష్ కుమార్



**ఉప్పల్, జూన్ 24 (నిఘా న్యూస్):** ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారానికి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి బీరప్ప గడ్డ డివిజన్ జనరల్ మేనేజర్ పి.సంతోష్ కుమార్ పేర్కొన్నారు. ఉప్పల్ జలమండలి బీరప్ప గడ్డ డివిజన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి మొత్తం 15 ఫిర్యాదులు స్వీకరించారు. చిలుకానగర్, ఆదర్శనగర్ ప్రాంతాల్లో మంచినీటి మురుగునీటి సమస్యను పరిష్కరించాలని జల్లి మోహన్, డివిజన్ మాజీ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు, కొంపల్లి రవీందర్ తదితరులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిఎం సంతోష్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో మురుగునీరు మంచినీటి సమస్యలపై వచ్చిన వాటిని త్వరగా పరిష్కరిస్తామని వెల్లడించారు. ఎక్కువగా లో ప్రెజర్, డ్రైనేజీ పొంగడం లాంటి లాంటి సమస్యలు అధికంగా వచ్చాయని, అనేక ప్రాంతాల్లో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ వేయడానికి ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ రావడం వల్ల పనులు ఆలస్యం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో డిజిఎం రజనీకాంత్ రెడ్డి, మేనేజర్లు కె.సత్యనారాయణ, మహమ్మద్ అసిఫ్ అలీ, పల్లె రవీందర్ లతోపాటు కైలాసగిరి, నాచారం, తదితర ప్రాంతాల మేనేజర్లు పాల్గొన్నారు.

# మన సంస్కారానికి నిదర్శనం నృత్య కళలు



### కవి విశ్లేషకులు పిఎన్ మూర్తి

**కూకట్ పల్లి, జూన్ 24 (నిఘా న్యూస్):** భారతీయ సంస్కృతి పరిరక్షణ సాంప్రదాయ నృత్యాలతోనే ప్రాచుర్యం పొందుతున్నవని, దానిని పరివ్యాప్తి చేస్తున్న కళా కారులు ధన్యులని ప్రముఖ కవి, విశ్లేషకులు పి.ఎన్ మూర్తి అన్నారు. భారత్ వికాస్ పరిషత్ సౌజన్యంతో, శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ యువ కళా వాహిని ఆధ్వర్యంలో జానపద నృత్య ప్రదర్శన కార్యక్రమం కూకట్పల్లి భారత్ వికాస్ పరిషత్ లో ఆదివారం ఘనంగా జరిగింది. యువకళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కవి విశ్లేషకులు పి.ఎన్ మూర్తి ముఖ్య అతిధిగా విచేయగా ,ప్రముఖ కథక్ గురువు అంజుబాబు,ప్రముఖ కూచిపూడి నృత్య కళా కారిణి డా.అనురాధ,సినీ నటి గాయత్రి భార్గవి అతిధులుగా కళా కారులను సత్కరించారు. అనంతరం ముఖ్య అతిధి మాట్లాడుతూ పాశ్చాత్య నృత్యాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా,మన కళలకు ప్రాధాన్యం ఇవ్వాలని, కళలు మన కన్న తల్లి లాంటివాని ,అమ్మ ను ఎంతగా ప్రేమిస్తామో కళలను అంతగానే ప్రేమించాలని అందుకుతల్లి తండ్రులు వారిని ప్రోత్సహించాలని, అవార్డులకే అసూయ పుట్టెలా మన ప్రతిభ వెలుగొందాలని అన్నారు. ఇంకా సభలో శ్రీ ఆకాంక్ష అధ్యక్షులు పాలపర్తి సంధ్యారాణి, కన్వీనర్ రఘుశ్రీ ప్రసంగించారు. నృత్య గురువు రమ వాణి సుందరి పర్యవేక్షణలో శ్రీ వాణి నృత్య నికేతన్ విద్యార్థినులు శ్రీ విద్య,జ్యోస్నా, యశ్విత,హాసిని, హృత్విక్,వైభవి, ధోనీతాసాయి, అమూల్య,ఆరభి, ఉద్ధవ్,భవ్య,ఉద్వైత,త్రిలోచన, శ్రీకాంత్లు లంబాడీ డాన్స్,చూడ చక్కని చిన్న దాన్ని, జీపీసీ డాన్స్,ఘల్లు ఘల్లు ,కోలో కోలో అంటూ జానపద నృత్యాలు ప్రదర్శించారు. పాలపర్తి సంధ్యారాణి, రఘుశ్రీ సభా సమన్వయం గావించారు.

# అనూహ్యా రెడ్డికి సేవా రత్న అవార్డు

### అనూహ్య సేవల్ని గుర్తించిన యూకే పార్లమెంట్



**హైదరాబాద్, జూన్ 24 (నిఘా న్యూస్):** నగరానికి చెందిన కోవిధ సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, ప్రముఖ సంఘ సేవకురాలు, కళాబంధు డాక్టర్ జి.అనూహ్య రెడ్డికి అరుదైన అవార్డు లభించింది. సేవారంగంలో విశేషమైన సేవలు అందించినందుకు గాను యూకే పార్లమెంట్ ఆమెను '2024 సేవారత్న (జ్యూవెల్ ఆఫ్ సర్వీసు) అవార్డుతో సత్కరించింది. గతంలో ప్రతిష్టాత్మకమైన 'ప్రైడ్ ఆఫ్ ఇండియా సేవా సామ్రాగ్ని 'సేవా కౌముథి' 'సేవా భూషణ్' వంటి అవార్డులను సైతం అనూహ్య రెడ్డి అందుకున్నారు. సోమవారం లండన్ పార్లమెంట్ వేదికగా హౌజ్ ఆఫ్ లార్డ్‌లో వరల్డ్‌కప్ క్రికెట్ కౌన్సిల్(డబ్ల్యూసీసీ) యూకే చైర్మన్ డాక్టర్ హరి ఓమ్‌త్యాగి, లండన్ మాజీ ఎంపీ పాల్ స్కలీలు, పార్లమెంట్ బృందం అనుహ్య రెడ్డికి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈసందర్భంగా అనూహ్య రెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా పేదలకు నిజాయితీగా అందించినందుకు తనకు ఈ గుర్తింపు దక్కిందన్నారు. 2014 నుంచి 'కోవిద సహృదయ ఫౌండేషన్' ద్వారా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నిస్వార్ధంగా సేవలందించడం వలనే ఈ అవార్డుకు అర్హత లభించిందన్నారు. ఎంజీఎల్ అడ్వైర్టైజ్మెంట్ జ్యూరీ మెంబర్స్ గగ్నీత్ కోర్, నితేష్ అరోరాలకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ అవార్డు అందుకునేలా సహకరించిన ప్రజలకు, ఫౌండేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణిలో 202 దరఖాస్తులు

### సమస్యలను సత్వరమే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**సిరిసిల్ల, జూన్ 24 (నిఘా న్యూస్):** ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి,ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు 91, ఉపాధి కల్పన శాఖకు 13, డీఆర్డీఓ 3, సిరిసిల్ల మున్సిపల్ 18, వేములవాడ మున్సిపల్ 3, ఎడి సర్వే 6, బి.సి.వెల్ఫేర్ 2, అగ్రికల్చర్ 2, ఎడ్యుకేషన్ 3, ఫారెస్ట్ 2, సివిల్ సప్లై 4, ఇరిగేషన్ 6, డి.ఎం. సివిల్ సప్లై 1, డి.ఎం.హెచ్. ఓ., 1, డి.పి. ఓ. 5, ఎక్సైజ్ 2, ఎస్సీ కార్పొరేషన్ 1, పంచాయితి రాజ్ 2, 2బి.హెచ్. కే. 2, ఎల్.డి.ఎం.1, సెస్ 8, ఎం.పి.డి. ఓ. ఇల్లంతకుంట 1, వేములవాడ 2, ఆర్.సి. ఓ. బి.సి. వెల్ఫేర్ 9, ఆర్.సి. ఓ. సోషల్ వెల్ఫేర్, 2, ఎస్.డి.సి.3 పోలీస్ 8, హాండ్లూమ్స్ టెక్స్టైల్స్ 1 ఆయా శాఖలకు అన్ని కలిపి మొత్తం 202 వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేకు విజ్ఞప్తి



**రామంతాపూర్, జూన్ 24 (నిఘా న్యూస్):** రామంతాపూర్ డివిజన్ నెహ్రూ నగర్ లో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక సంక్షేమ సంఘం ప్రతినిధులు సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. వెంటనే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే నెహ్రూ నగర్ లో అధికారులతో కలిసి పర్యటించి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,బి ఆర్ ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, కాసం మహిపాల్ రెడ్డి, సంక్షేమ సంఘం ప్రతినిధులు జి.నర్సింగ్ రావు,కృష్ణ ముదిరాజ్, కొంపల్లి ఉపేందర్,తుట్ నరసింహ బాలకృష్ణ గౌడ్,రాము,సేనాపతి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగులో ప్రమాణం చేసిన కేంద్ర మంత్రి



**న్యూఢిల్లీ/శ్రీకాకుళం, జూన్ 24 (నిఘా న్యూస్):** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి, శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు పార్లమెంటు సభ్యుడిగా పార్లమెంటు హాల్లో ప్రమాణ స్వీకారం చేశారు. అంతకు ముందు పార్లమెంటు సభ్యులు అందరి చేత ప్రొట్రీమ్ స్పీకర్ ప్రమాణం చేయించారు. అయితే రామ్మోహన్ నాయుడు తెలుగులో ప్రమాణం చేసి మాతృ భాష తెలుగుపై తనకున్న మక్కువను ఈ సందర్భంగా పార్లమెంటు హాల్లో బయట పెట్టారు. రామ్మోహన్ నాయుడుకు హిందీ, ఇంగ్లీష్,తెలుగు,తమిళ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్నప్పటికీ మాతృ భాషలో ప్రమాణం చేసి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని డిల్లీలో చాటి చెప్పారని పలువురు ప్రశంసించారు.

## కమ్యూనిటీ హాల్ పనులు ప్రారంభం

### హాజరైన డిప్యూటీ మేయర్, స్థానిక కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, జూన్ 24 (నిఘా న్యూస్):** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ లో రూ.50 లక్షల వ్యయంతో నూతనంగా ప్రారంభిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణ వైస్ ప్రెసిడెంట్ శోభారాణి జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి ఎన్ఎంసి మునిసిపల్ ఇంజినర్ అరుణ్ కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డి సూపర్వైజర్ సురేష్, కాలనీ అసోసియేషన్ సభ్యులు స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ డ్యామ్ ఎస్పీఎఫ్ ఇన్చార్జిగా ఎస్సై విజయ్ కుమార్



**నాగార్జునసాగర్, జూన్ 24 (నిఘా న్యూస్):** నాగార్జునసాగర్ డ్యాం భద్రతా విభాగంలో ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న భాస్కర్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీకి బదిలీ అయిన సందర్భంగా సోమవారం ఆయన నాగార్జునసాగర్ నుండి అసెంబ్లీకి వెళ్లారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ ఎస్పీఎఫ్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న విజయ్ కుమార్ కు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ బదిలీల్లో భాగంగా నాగార్జునసాగర్ డ్యాం సీఐగా భాస్కర్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లారు. ప్రభుత్వం డ్యాం ఎస్పీఎఫ్ కొత్త ఆర్ఐను నియమించే వరకు ఎస్సై విజయ్ కుమార్ విధులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఇంటర్ బెటర్మెంట్ ఫలితాల్లో శశాంక్ ప్రతిభ



**మధిర, జూన్ 24 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు సోమవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ బెటర్మెంట్, సప్లమెంటరీ పరీక్షా ఫలితాల్లో పాగి బాలస్వామి కుమారుడు పాగి శశాంక్ 467 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించారు. శశాంక్ ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ పూర్తి చేశారు. ఫస్టు ఇయర్ ఎంపీసీ విభాగంలో శశాంక్ 470 మార్కులకి 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం పొందారు. తొలిసారి వెలువడిన పరీక్షా ఫలితాల్లో 466 మార్కులు సాధించగా బెటర్మెంట్లో మరో మార్కు సాధించారు. రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించిన శశాంక్ ను పట్టణంలో పలువురు ప్రముఖులు అభినందించారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం





**వేములవాడ, జూన్ 24 (నిఘా న్యూస్):** కన్నతల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఉన్నత పదవులు అనుభవించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గుచేటు అని వేములవాడ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, పట్టణ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ ధ్వజమెత్తారు. తెలంగాణ చౌక్ వద్ద జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు దిష్టిబొమ్మ దగ్ధం అడ్డుకునే ప్రయత్నం చేశారు. అప్పటికే సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు, శాంతియుతంగా నిరసన చేపడితే పోలీసులను పెట్టి అడ్డుకోవడం నీచ రాజకీయానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతుందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని నిమ్మశెట్టి విజయ్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పులివర్తికి శుభాకాంక్షల వెల్లువ



**చంద్రగిరి, జూన్ 24 (నిఘా న్యూస్):** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసి మొట్ట మొదటిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా తిరుపతిలోని పార్టీ ఆఫీసు నందు చిత్తూరు జిల్లా మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కొంగర బాలాజీ,భాష్యం మదన్ మోహన్ చౌదరిలు తిరుపతిలోని పార్టీ ఆఫీసు నందు కలిసి శుభాకాంక్షలు సోమవారం తెలియజేశారు.

## ప్రతిభావంతులకు పురస్కారాలు ప్రధానం



**శ్రీకాకుళం/సంతబొమ్మాళి, జూన్ 24 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలంలోని దండు గోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నందు సెమ్స్ ఒలింపియాడ్ ప్రతిభ పరీక్ష జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి,రాష్ట్ర,జోనల్ స్థాయి ర్యాంకులు పొందిన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి కె.వేంకటేశ్వరరావు సత్కరించి, పురస్కారం అందించారు. ఈ సందర్భంగా పురస్కారం అందుకున్న డిజీ పురం హై స్కూల్ విద్యార్థులు ఎ.కీర్తన, ఐ.దీపిక, బి.కామేశ్వరరావు, బి.ఆకాంక్ష, ఎస్.కీర్తన, డి.నవమనోజ్ఞలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.చైతన్య ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే పోటీ పరీక్షలలో పాల్గొనటం వలన భవిష్యత్ లో రాణించ గలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి లక్ష్మి,నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీ ధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, మార్కండేయులు, రోజా పాల్గొన్నారు.

## రైతుబందు సకాలంలో అందించాలి

### నర్సప్పగూడ మాజీ ఉపసర్పంచ్ డిమాండ్



**నందిగామ, జూన్ 24 (నిఘా న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా రైతులుకు పెట్టుబడి సాయం కింద సకాలంలో రైతు బందు అందించాలని నర్సప్ప గూడ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ కట్న శేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ ఇన్ని రోజులు వర్షాలు లేక ఇప్పుడు పెట్టుబడి లేక రైతులు ఇక్కట్లు పడుతున్నారు. జూన్ మొదటి వారం అందించాల్సిన రైతు బంధు ఇప్పటికి పత్తా లేదు. రైతులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి రైతు బంధు తక్షణమే పెట్టుబడి సాయం కింద అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు జూన్ మొదటి వారంలోనే రైతుబంధు ఇచ్చేవారు. ఇప్పుడున్న ప్రభుత్వానికి అలసత్వం వహిస్తుందని ప్రశ్నించారు. ఇకనైనా మొద్దు నిద్ర నుండి మేల్కొని,రైతు సంక్షేమం కోసం రైతుబంధు సకాలంలో అందేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఎల్ఐజీ, విద్యుత్ నగర్ కాలనీలో బస్తీ దర్శన్





## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### భారతీనగర్ కార్పొరేటర్ సింధు రెడ్డి

**పటాన్ చెరు, జూన్ 24 (నిఘా న్యూస్):** డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు భారతీనగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి అన్నారు. బస్తి దర్శన్ కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధిలోని ఎల్ఐజి కాలనీ, విద్యుత్ నగర్ కాలనీలో జలమండలి, బల్దియా ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సోమవారం పర్యటించారు. ఎన్నికల కోడ్ వల్ల ఎల్ఐజీ కాలనీలో మంజూరైన సిసి రోడ్ల పనులను సుమారు 51 లక్షలతో కార్పొరేటర్ సింధు ప్రారంభించారు. రోడ్డు వేసేటప్పుడు నీటి పైప్ లైన్, డ్రైనేజీ మ్యాన్ హోల్లకు నష్టం జరగకుండా చూడాలని అధికారులను కోరారు. స్లోప్స్ చెక్ చేసుకుని ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆమె సూచించారు. అనంతరం విద్యుత్ నగర్ కాలనీలో కొత్తగా తెల్లాపూర్ మున్సిపాలిటీ అధ్వర్యంలో వేస్తున్న డ్రైనేజీ లైన్ తో అన్నమయ్య ఎన్ క్లేవ్ కాలనీ దగ్గర ఓపెన్ సెవరేజ్ సమస్య ఏర్పడుతుందని కాలనీ సొసైటీ సభ్యులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందని కార్పొరేటర్ సింధు తెలిపారు. అతి త్వరలో తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి, కమిషనర్, ఇంజనీరింగ్ విభాగం జిహెచ్ఎంసి, జలమండలి అధికారులతో కలిసి పర్యటిస్తామని చెప్పారు. బస్తి దర్శన్ లో తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని కార్పొరేటర్ సింధు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ శాఖ ఏ.ఈ చంద్రశేఖర్, వర్క్ ఇన్స్పెక్టర్ అక్రం, జలమండలి ఏఈ జనార్దన్, ఎల్ఐజీ కాలనీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి, డైరెక్టర్ శామ్యుల్ జాన్, రాజలింగం మహిళా సర్కిల్ సెక్రెటరీ సరిత సత్యవతి, అన్నమయ్య ఎంక్లేవ్ కాలనీ అధ్యక్షులు ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షులు కిషోర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాటి సత్యనారయణ, యాదిరెడ్డి యూసఫ్, జావిద్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాతపట్నం ఎమ్మెల్యే ఎంజీఆర్ కు ఘన స్వాగతం



**శ్రీకాకుళం, జూన్ 24 (నిఘా న్యూస్):** పాతపట్నం నియోజకవర్గం శాసన సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నేడు పాతపట్నం నియోజకవర్గ కేంద్రానికి విచ్చేసిన శాసనసభ్యులు మామిడి గోవిందరావుకి నౌతళ జంక్షన్ నుంచి పాతపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ముందుగా వేలాది ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీగా ఊరేగింపుతో తన అభిమాన నాయకుడిని స్వాగతం పలకగా, అడుగడుగునా మహిళా సోదరీమణులు వీర తిలకాలు నుదుట దిద్ది,మంగళహారతులతో స్వాగతం



పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే ఎంజీఆర్, నా జీవితాంతం పాతపట్నం నియోజకవర్గం ప్రజల అభివృద్ధికై కట్టుబడి ఉంటానని,ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత నిధులను కూడా వెచ్చించి అభివృద్ధి పథంలో నడుపుతానని తెలిపారు. అలాగే ఒక సామాన్యుడికి మీరు చూపే ఆదరాభిమానాలు నా జీవితంలో మరచి పోలేనని అన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఓ అన్నగా,ఓ కొడుకుగా,మీ ఇంటి బిడ్డగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భావోద్వేగానికి లోనయ్యారు.

# వేములవాడలో బిఆర్ఎస్ నిరసనలు

- చెక్కపల్లి గ్రామ చౌరస్తా వద్ద జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం



**వేములవాడ, జూన్ 24 (నిఘా న్యూస్):** వేములవాడ రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు గోస్కుల రవి ఆధ్వర్యంలో చెక్కపల్లి గ్రామ చౌరస్తా వద్ద జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం చేశారు. పార్టీ తరపున గెలిచి వేరే పార్టీలోకి వెళ్లి కన్న తల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీని మోసం చేయడానికి మనసు ఎలా వచ్చిందని పార్టీ కార్యకర్తలు విమర్శించారు. అనంతరం సంజయ్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నిరసన కార్యక్రమంలో మాజీ సర్పంచులు సుమన్, మల్లారం తిరుపతి, పిట్టల వెంకటేష్, లక్ష్మణ్, పసుల అంజి, తీగల శ్రీనివాస్ పొన్నం మహేష్ ,రవీందర్ రెడ్డి, గుంటి అంజయ్య, బండారి శ్రీనివాస్, నేదురి సంతోష్ నెదురి శ్రీకాంత్, తలారి రవి, ఎడపెల్లి రవి, ఎడపెల్లి మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# సేవల ఫలితంగానే సిపిఐకి ప్రజాదరణ



- ప్రతి సమస్యకు పరిస్కారం చూపేవరకు విశ్రమించను
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

**కొత్తగూడెం/లక్ష్మీదేవిపల్లి, జూన్ 24 (నిఘా న్యూస్):** ప్రజా క్షేత్రంలో ఉంటూ అన్నివర్గాల ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే సీపీఐకి రోజురోజుకు జనాదరణ పెరుగుతోందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండ గ్రామపంచాయతి చాటివారిగూడెం గ్రామంలో జరిగిన ఆత్మీయ సమ్మేళన సభ జాగిరింది. సభ సందర్భంగా వుమ్మడి చాతకొండ గ్రామపంచాయతీకి చెందిన వంద కుటుంబాలు వర్స లక్ష్మయ్య, వర్స రమణ, వేర్పుల సరితా, కాల్వ క్రాంతి, జ్ఞాన ముత్యం నేతృత్వంలో కూనంనేని సమక్షంలో చేరాయి. వీరికి పార్టీ కందివాకప్పి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడాతూ గడిచిన ఆరునెలల్లో నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిస్కారంకోసం శక్తివంచన లేకుండా కృషి చేశానని అన్నారు. ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, వైద్యం, రహదారుల సౌకర్యం వంటివి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రతుత్వంపై వత్తిడి తెస్తున్నాన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం ఉమ్మడి సీతారాంపురం గ్రామపంచాయతీకి చెందిన 50 కుటుంబాలు సోమవారం కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్ నందు జరిగిన కార్యక్రమంలో వీరికి పార్టీ కందివాకప్పి పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని కూనంనేని అందించారు. అనంతరం జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ పార్టీలో చేరుతున్నవారు సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాల బాధ్యతలు తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అవసరమైతే పోరాటాలు నిర్వహించాలని సూచించారు. కార్యకర్తలు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బోడా రాములు, బానోత్ మోహన్, బానోత్ భద్రు, నూనావత్ రాంచందర్, ముత్తయ్య, మాలోత్ నర్సింహా, భూక్యా శ్రీను నేతృత్వంలో చేరికలు జరిగాయి. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా,జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు మామిడాల ధనలక్ష్మి నాయకులు లగడపాటి రమేష్, నిమ్మగడ్డ వేంకటేశ్వర్లు,ఈ రామారావు, గోపాల్ రావు, గాబ్రియేలు,నూనావత్ గోవిందు,జర్పుల ఉపేందర్, సపావట్ రవి తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం

### కాంగ్రెస్ లో చేరికపై బిఆర్ఎస్ నాయకుల నిరసన



**ముస్తాబాద్, జూన్ 24 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ముస్తాబాద్ పట్టణాధ్యక్షుడు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పై ఎంతో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చి గెలిపించారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సంజయ్ బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని నిరసిస్తూ వారి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందని తెలిపారు. వ్యక్తిగత లబ్ధి కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. ఒక పార్టీ గెలిచి మరొక పార్టీలో చేరడం పార్టీ ఫిరాయింపులు సరి కాదని మండిపడ్డారు. ప్రజలు తప్పకుండా గుణపాఠం చెపుతారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కొమ్ము బాలయ్య,భరత్,మల్లేశం మనోహర్,మల్లేష్ యాదవ్, స్వామి,నవీన్,నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలపై కాంగ్రెస్ నేతల ఫిర్యాదు



**ముస్తాబాద్, జూన్ 24 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులపై చర్యలు తీసుకోవాలని ఎంఆర్ సి సిబ్బందికి కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు రాకేష్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా విద్యపై వ్యాపారం చేస్తూ,విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలలో పాఠ్యపుస్తకాలు, బెల్టులు, డ్రెస్సులు, టైలు అమ్ముతున్నారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**అడ్డగూడూరు, జూన్ 24 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల కేంద్రంలో ధర్మారం గ్రామానికి చెందిన లాదినేని జగన్ – పల్లవి ల కుమార్తె శరణ్య నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలెబోయిన లింగయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలెంల సైదులు బాలెంల విద్యాసాగర్, బాలెంల మహేందర్, పూలపల్లి రాజశేఖర్ రెడ్డి,మేకల పవన్, బాలెంల జీవన్, బాలెంల మధుకర్, పయ్యావుల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ప్రజావాణి

### అధికారులకు 33 మంది దరఖాస్తులు



**పీర్జాదిగూడ, జూన్ 24 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమీషనర్ త్రిలేశ్వర్ రావు ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతి పత్రాలను స్వీకరించారు. సుమారు 33 అర్జీలు అందాయని అధికారులు తెలిపారు. ప్రజా వాణిలో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే ధ్యేయంగా తాము పని చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాస్ రెడ్డి,ఏఈ బిక్షపతి టిపిఓ అలీ పాష తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం



**విశాఖపట్నం, జూన్ 24 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల వేదికకు 72 వినతులు వచ్చాయని విశాఖ మేయర్ హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. మేయర్ తో పాటు జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీలను తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# లీకుల మయమైన మోడీ సర్కార్

- షరతులు లేని రుణమాఫీని అమలు చేయండి
- ఈనెల 28 నుంచి సిపిఐ రాష్ట్ర సమావేశాలు



**ఖమ్మం, జూన్ 2 4(నిఘా న్యూస్):** బొగ్గుబ్లాకుల వేలం పాటతో సింగరేణి మనుగడ ప్రశ్నార్థకమైందని సింగరేణి పరిరక్షణకు బొగ్గుబావులను సింగరేణికి అప్పగించాలని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు.సోమవారం సి.పి.ఐ జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవనంలో జరిగిన సిపిఐ ప్రజా సంఘాలు,జిల్లా సమితిసభ్యుల సమావేశం మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగింది. సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ గతంలో బి.ఆర్.ఎస్., బొగ్గుబ్లాక్ ల వేలానికి పరోక్ష అనుమతిచ్చిందని దీనితో కోయగూడెం,సత్తుపల్లి, ఉపరితలగనులు ప్రైవేట్ పరం అయ్యాయన్నారు. ఇప్పుడు మరో 3 బ్లాకులను వేలం వేసేందుకు సిద్ధమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వేలాన్ని అడ్డుకోవాలని ఆయన సూచించారు. సింగరేణి పరిధిలోని బొగ్గు నిల్వలు కుచించక పోతున్నాయని మరికొద్ది రోజులలో సింగరేణికి బొగ్గు దొరకడం కష్టమౌతుందన్నారు. సింగరేణి నుంచి ప్రభుత్వం తక్కువ ధరకు బొగ్గును కొనుగోలు చేస్తూ ప్రైవేట్ కంపెనీల నుంచి ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తుందని హేమంతరావు ఆరోపించారు. ప్రైవేట్, సింగరేణి ధరల వ్యత్సాసాన్ని చూస్తే పాలకుల డొల్లతనం బయటపడుతుందన్నారు. మోడీ పాలన లీకుల మయమైందని ఇప్పటికీ 70 సార్లు జాతీయ స్థాయి ప్రశ్నాపత్రాలు లీకయ్యాయని దీనికి ప్రధాని మంత్రి బాధ్యత వహించాలని హేమంతరావు డిమాండ్ చేశారు. కోట్లాది మంది విద్యార్థుల భవితవ్యంతో ప్రభుత్వం చెలగాట మాడిందన్నారు. నిట్ పరీక్షల నిర్వాహకుడు ప్రదీప్కుమార్ జోషిని ప్రభుత్వం ఉపేక్షిస్తూ వచ్చిందని గతంలో వ్యాపమ్ కుంభకోనంలో ఉన్న జ్యోషి తిరిగి నీట్-నెట్ పరీక్షల నిర్వహణ అప్పగించిందని ఆయన తెలిపారు. మొత్తం నీట్-నెట్ పరీక్షల వ్యవహారంలో సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ రుణం తీసుకున్న రైతులకు షరత్లు లేకుండా రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని హేమంతరావు కోరారు. రేషన్ కార్డు, తదితర వ్యవహారాలను రుణ మాఫీలతో ముడిపెట్టరాదని హేమంతరావు పేర్కొన్నారు. రైతు బరోసాను వెంటనే అమలు చేయాలని రైతు రుణాలను మాఫీచేసి కొత్తరుణాలను ఇవ్వాలని ఆయన కోరారు. సిపిఐ రాష్ట్ర స్థాయి సమావేశాలు ఈ నెల 28 నుంచి 30 వరకు జరుగనున్నాయన్నారు. ఈ సమావేశాలకు ముఖ్యఅతిథులుగా జాతీయ కార్యదర్శి కె.నారాయణ, జాతీయ కార్యవర్గసభ్యులు అజీజాపాషా, చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పాల్గొంటారన్నారు. ఈ సమావేశాలలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని, భవిష్యత్ కార్యాచరణ రూపొందించ నున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలాన రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి యర్రాబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వాణిలో ఐదు ఫిర్యాదులు

### ఫిర్యాదులు స్వీకరించిన సర్కిల్ ఉప కమిషనర్ రవికుమార్



**రాజేంద్రనగర్, జూన్ 24 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఐదు ఫిర్యాదులు వచ్చాయని సర్కిల్ ఉప కమిషనర్ రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమములో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. ఇందులో భాగంగా మూడు పట్టణ ప్రణాళిక విభాగం,రెండు సీసీ రోడ్ల నిర్మాణానికి ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా ప్రజా వాణిలో ఫిర్యాదు చేయవచ్చున్నారు.

## బిజెఎంసి అభివృద్ధి పనులకు 51,11 కోట్ల తీర్మాణం




**రాజేంద్రనగర్, జూన్ 24 (నిఘా న్యూస్):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ లతా ప్రేమ్ గౌడ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో కార్పొరేషన్ లో చేపట్టవలసిన వివిధ రకాల అభివృద్ధి పనులకు రూ.51.11 కోట్ల రూపాయల పనులకు తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా మేయర్ లతా ప్రేమ్ గౌడ్ మాట్లాడుతూ మేయర్ గా ఎన్నికైన అనంతరం తొలి కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కౌన్సిల్ సమావేశంలో బిటి రోడ్డులు విడిసిసి రోడ్డు,యుజిసి, కమ్యూనిటీ హాల్స్, పార్కుల అభివృద్ధికి అలాగే ఇతర పనుల నిమిత్తం రూ.51.11 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు నిధులను కేటాయించడం జరిగిందన్నారు. కార్పొరేటర్లలందరు చేతులెత్తి మద్దతు తెలుపడం జరిగిందన్నారు.

## చిత్తూరు ఎంపిగా దగ్గుమళ్ళ ప్రమాణ స్వీకారం

### ప్రజాస్వామ్య విలువల్ని కాపాడతానని ఉద్ఘాటన



**చిత్తూరు, జూన్ 24 (నిఘా న్యూస్):** చిత్తూరు పార్లమెంటు సభ్యునిగా సోమవారం లోక్ సభలో ప్రమాణ స్వీకారం చేశారు, దగ్గుమళ్ళ ప్రసాద్ రావు 2024 సార్వత్రిక ఎన్నికల్లో రెండు లక్షలా ఇరవై మూడు వేల పైచిలుకు ఓట్లతో గెలుపొందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మొట్ట మొదటిసారిగా చట్టసభల్లోకి అడుగుపెట్టిన ప్రసాద్ రావు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వెలుపలకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. తమ అధినేత నారా చంద్రబాబునాయుడు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము కానీవ్వకుండా రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం ప్రజా సేవకుడిగా పనిచేస్తానని తెలియజేశారు. అదే సమయంలో ప్రజాస్వామ్య విలువల్ని కాపాడుతానని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు. ప్రజా సమస్యల పరిష్కరించి, ప్రజల ఆశయాలకనుగుణంగా తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.

## తిరుపతి ఎంపీగా గురుమూర్తి ప్రమాణ స్వీకారం




**తిరుపతి, జూన్ 24 (నిఘా న్యూస్):** తిరుపతి పార్లమెంటు సభ్యుడిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికైన మద్దిల గురుమూర్తి నేడు ఢిల్లీ పార్లమెంటులో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన మాట్లాడుతూ జగ్ననన్న ఆశీస్సులతో తిరుపతి పార్లమెంట్ ప్రజల ఆధరాభిమానాలతో పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికయ్యానని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తిరుపతి పార్లమెంట్ ప్రజలకి అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే తన విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలకు సిఎం, డిప్యూటీ సిఎం ఫోటోలు అందజేత



**తిరుపతి, జూన్ 24 (నిఘా న్యూస్):** తిరుపతిలోని 45 వార్డు తుమ్మ వాణిగుంట ప్రభు త్వ హైస్కూల్ సిబ్బందికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటో మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఫోటోలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సెక్టరి ఇన్ చార్జ్, మునిశేఖర్ రాయల్, యూనిట్ ఇన్ చార్జ్, మధు యాదవ్ జగన్నాథం సుజాత సూరిబాబు మైసమ్మ సుబ్బు వార్డు సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యంగా స్కూల్లో సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరిస్తామని తెలిపారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి



### స్నేక్ సొసైటీ వ్యవస్థాపకులు కృష్ణ సాగర్

**పెబ్బేరు, జూన్ 24 (నిఘా న్యూస్):** సాగర్ స్నేక్స్ సొసైటీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటండి భావితరాలకు వాయువు ఇవ్వండి అంటూ అల్లంపూర్ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్రగా "సాగర్ స్నేక్స్ సొసైటీ" వ్యవస్థాపకులు కృష్ణసాగర్ పాదయాత్ర... సోమవారం పెబ్బేరు షిరిడి సాయిబాబా ఆలయానికి చేరుకుంది. షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ, అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు, అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి కమిటీ సభ్యులు స్వాగతం పలుకుతూ.... సాయిబాబా ఆలయ పార్కులో కొబ్బరి చెట్టును మామిడి చెట్టును కృష్ణ సాగర్ తో నాటించి ఆలయ అర్చకులు గోవర్ధన చారి, నవీన్ శర్మలచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం స్నేక్ సొసైటీ వ్యవస్థాపకులు కృష్ణా సాగర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర నాయకులు వడ్డె ఈశ్వర్, వనపర్తి జిల్లా సంస్కృతిక విభాగం కన్వీనర్లు మేకల ఎల్లయ్య,మేకల. నాగరాజు, వెంకటేశ్వర్ రెడ్డి,వర్కింగ్ కమిటీ కన్వీనర్ జి.బాలవర్ధన్... ఆలయాల కమిటీ సభ్యులు హనుమంత్ రెడ్డి,కె.శ్రీనివాస్ గౌడ్, కిషోర్, బుచ్చయ్యశెట్టి, సంబు జయప్రకాష్ శెట్టి, అమర్, కళ్యాణ్ గౌడ్, అనిల్ గౌడ్, శేఖర్,కె.వినోద్,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు వాహనాలు



**పలమనేరు, జూన్ 24 (నిఘా న్యూస్):** పట్టణంలోని చెన్నై బెంగళూరు రహదారి ప్రక్కనున్న సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుటే ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా నిత్యం ద్విచక్ర వాహనాలు నిలిచి ఉండడంతో అటువైపు వెళుతున్న వాహనదారులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ఈ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు భూక్రయ విక్రయాలకు వేలాదిమంది వస్తుంటారు. తద్వారా కార్యాలయానికి ప్రతిరోజూ లక్షలాది రూపాయలు ఆదాయం వస్తోంది. అలాగే ఇక్కడి సిబ్బందికి పరోక్షంగా లక్షలాదిరూపాయలు చేతులు మారుతుంటాయి. ఇంత ఆదాయం వచ్చే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ప్రజలసాధక భాధకాలను అర్థం చేసుకొని, వాహనాలు నిలుపు కోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలను సూచించక, వేడుక చూస్తున్నారని ప్రజలంటున్నారు. అధికారులు, సిబ్బందికి మాత్రం సబ్ రిజిస్టర్ కార్యాలయ ఆవరణలోనే వాహనాలు నిలుపుకొనే వెసులుబాటు ఉందని తెలిసింది. ఈ క్రమంలో కార్యాలయం ముందే అధికంగా ద్విచక్రవాహనాలు ఆపడం వలన రాకపోకలకు ఎక్కువగా అంతరాయం కలుగుతోందని, పాదచారులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయంపై సబ్ రిజిస్టర్,పోలీసుశాఖ ఆర్.అండ్.బి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెళువెత్తుతున్నాయి. గతంలో ఈసమస్యల పైన పలు పత్రికలు, మీడియా చానళ్లలో వార్తలు వెలువడినా కూడా పట్టించు కోకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనమని చెప్పవచ్చు.

## ఈనెల 28 నుంచి సిపిఐ రాష్ట్ర సమావేశాలు



### సిపిఐ సమావేశంలో బాగం హేమంతరావు

**ఖమ్మం, జూన్ 24 (నిఘా న్యూస్):** బొగ్గుబ్లాకుల వేలం పాటతో సింగరేణి మనుగడ ప్రశ్నార్థకమైందని సింగరేణి పరిరక్షణకు బొగ్గుబావులను సింగరేణికి అప్పగించాలని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు.సోమవారం సి.పి.ఐ జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవనంలో జరిగిన సి.పి.ఐ ప్రజా సంఘాలు,జిల్లా సమితిసభ్యుల సమావేశం మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగింది. సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ గతంలో బి.ఆర్.ఎస్., బొగ్గుబ్లాక్ ల వేలానికి పరోక్ష అనుమతిచ్చిందని దీనితో కోయగూడెం,సత్తుపల్లి, ఉపరితలగనులు ప్రైవేట్ పరం అయ్యాయన్నారు.ఇప్పుడు మరో 3 బ్లాకులను వేలం వేసేందుకు సిద్ధమైందని,కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వేలాన్ని అడ్డుకోవాలని ఆయన సూచించారు. సింగరేణి పరిధిలోని బొగ్గు నిల్వలు కుచించక పోతున్నాయని మరికొద్దిరోజులలో సింగరేణికి బొగ్గుదొరకడం కష్టమౌతుందన్నారు. సింగరేణి నుంచి ప్రభుత్వం తక్కువ ధరకు బొగ్గును కొనుగోలు చేస్తూ ప్రైవేట్ కంపెనీల నుంచి ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తుందని హేమంతరావు ఆరోపించారు.ప్రైవేట్, సింగరేణి ధరల వ్యత్సాసాన్ని చూస్తే పాలకుల డొల్లతనం బయటపడుతుందన్నారు.మోడీ పాలన లీకుల మయమైందని ఇప్పటికీ 70 సార్లు జాతీయ స్థాయి ప్రశ్నాపత్రాలు లీకయ్యాయని దీనికి ప్రధాని మంత్రి బాధ్యత వహించాలని హేమంతరావు డిమాండ్ చేశారు.కోట్లాది మంది విద్యార్థుల భవితవ్యంతో ప్రభుత్వం చెలగాట మాడిందన్నారు.నిట్ పరీక్షల నిర్వాహకుడు ప్రదీప్కుమార్ జోషిని ప్రభుత్వం ఉపేక్షిస్తూ వచ్చిందని గతంలో వ్యాపమ్ కుంభకోనంలో ఉన్న జ్యోషి తిరిగి నీట్-నెట్ పరీక్షల నిర్వహణ అప్పగించిందని ఆయన తెలిపారు. మొత్తం నీట్-నెట్ పరీక్షల వ్యవహారంలో సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ రుణం తీసుకున్న రైతులకు షరత్లు లేకుండా 2 లక్షల రుణమాఫీని అమలు చేయాలని హేమంతరావు కోరారు. రేషన్కార్డు, తదితర వ్యవహారాలను రుణ మాఫీలతో ముడిపెట్టరాదని హేమంతరావు పేర్కొన్నారు. రైతు బరోసాను వెంటనే అమలు చేయాలని రైతు రుణాలను మాఫీచేసి కొత్తరుణాలను ఇవ్వాలని ఆయన కోరారు. సి.పి.ఐ రాష్ట్ర స్థాయి సమావేశాలు ఈ నెల 28 నుంచి 30 వరకు జరుగనున్నాయన్నారు. ఈ సమావేశాలకు ముఖ్యఅతిథులుగా జాతీయ కార్యదర్శి కె.నారాయణ, జాతీయ కార్యవర్గసభ్యులు అజీజాపాషా, చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పాల్గొంటారన్నారు. ఈ సమావేశాలలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని, భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలాన, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు తదితరులు పాల్గొన్నారు.

## విధులలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవు

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్




**వికారాబాద్, జూన్ 24 (నిఘా న్యూస్):** విధులలో నిర్లక్ష్యం వహించిన వారు ఎంతటి వారైనా తగిన చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కలెక్టర్ కు చెప్పారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో నాలుగు గంటల వరకు ఉండవలసిన వైద్యా ధికారిణి మూడు గంటల లోపే ఇంటి బాట పట్టారు. ఆస్పత్రి నిర్వహణ సైతం సక్రమంగా లేకపోవడం, ఆస్పత్రిలో తగిన ఔషధాలు లేకపోవడంతో అసహనం వ్యక్తం చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ విషయంపై డీఎంహెచ్ఓ కు ఫోన్లో సంప్రదించగా డిఎంహెచ్ఓ స్పందించకపోవడంతో కలెక్టర్ కు ఫోన్ చేసి విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పందించిన కలెక్టర్ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ విధులలో నిర్లక్ష్యం వహించిన వారిపై తప్పనిసరి చర్యలు తీసుకుంటామని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు సమాధానమిచ్చారు. డిఎంహెచ్ఓ సెలవులో ఉన్నారని తెలిపారు.

## గంజాయి నిందితులకు 10 సంవత్సరాలు జైలు



**ఖమ్మం, జూన్ 24 (నిఘా న్యూస్):** ఖమ్మం పట్టణానికి చెందిన పడిమల శివ, బానోత్ లక్ష్మణ్, సంగెపు భాస్కర్ లకు గంజాయి కేసులో 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు నిందితులకు యాభై వేల రూపాయల జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయాధికారి కె.ఉమాదేవి సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం మార్చి 28 2022వ తేదీన ఖమ్మం పట్టణములోని శ్రీ శ్రీ సర్కిల్ వద్ద ఖమ్మం-1 ఎక్సైజ్ పోలీసు లు తనిఖీలు నిర్వహించగా,నిందితులు హెూండా ఆక్టివ స్కూటర్ పై అక్రమంగా 4 కేజీల గంజాయిని వారి వద్ద నుండి స్వాధీనం చేసుకుని,కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్ కు తరిలించి,అట్టి కేసును దర్యాప్తుచేసి కోర్టులో చార్జీషీట్ ధాఖలు చేయగా,అట్టి కేసును విచారించిన న్యాయమూర్తి నిందితులపై నేరం రుజువు కావడంతో పైవిధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.శంకర్ వాదించగా, లైజనింగ్ అధికారి కె.మోహన్ రావు, కోర్టు కానిస్టేబుల్ టి. మారేశ్వర్ రావు,హెూంగార్డు యం.డి ఆయ్యూబ్ లు సహకరించారు.

## తంబువాని గుంటలో చంద్రబాబు చిత్రపటాల పంపిణీ



**తిరుపతి, జూన్ 24 (నిఘా న్యూస్):** తిరుపతిలోని 45 వార్డు తంబువానిగుంట గవర్నమెంట్ స్కూల్ కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోటో, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఫోటోలు సోమవారం టిడిపి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఇన్చార్జి మునిశేఖర్ రాయల్, యూనిట్ ఇన్చార్జి మధు యాదవ్, జగన్నాథం, సుజాత సూరిబాబు, మైసమ్మ, సుబ్బు మరియు వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది ముఖ్యంగా స్కూల్లో సమస్యలు అడిగి తెలుసుకుని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం కూడా జరిగింది.



జూలై 1న సచివాలయం సిబ్బంది ఇంటింటికి, ప్రతీ ఇంటికి వెళ్ళి ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం లోపల ఫించన్ దారులకు ఏడు వేల రూపాయల పింఛను అందజేస్తారు. పింఛన్ దారులు సచివాలయం దగ్గరకు రానవసరం లేదు.

*–అమరావతి, జూన్ 24 (నిఘా న్యూస్):*

## ఆరోగ్య కేంద్రం తలుపులు మాయం



**ఎటపాక, జూన్ 24 (నిఘా న్యూస్):** కంచే చేనును మేసింది అనే సామెతకు అనుగుణంగానే ఎటపాక మండల పరిధిలోని గౌరిదేపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో దూరబంధాలకు ఉన్న నాలుగు తలుపులు మాయమైనట్లు తెలుస్తుంది. అక్కడ ఆరోగ్య కేంద్రంలో పనిచేసే ఓ వ్యక్తి మాయం చేసినట్లు సమాచారం. ప్రభుత్వ ప్రోపర్టీని దొంగతనంగా తీసుకెళ్లి ఆ పీహెచ్ సి లోనే పనిచేసే వ్యక్తి వాళ్ళ ఇంటికి పెట్టుకొని వాడుకుంటున్నారని గ్రామస్తుల్లో చర్చ బలంగా వినిపిస్తుంది.

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు

### ఎస్సై హరిప్రసాద్ రెడ్డి



**పెబ్బేరు, జూన్ 24 (నిఘా న్యూస్):** బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ పై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన పెబ్బేరు పట్టణానికి చెందిన తోకల మహేష్ పై సోమవారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి కథనం ప్రకారం. వాట్సాప్ గ్రూపులలో రాజకీయపరమైన విద్వేషాలు రెచ్చగొట్టే చర్చలు జరిపారు. పెబ్బేరు పట్టణానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ పై వ్యక్తిగతంగా దూషించి అతని మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు

## ఐఆర్‌సీటీసీ ఐడీతో వేరేవారికి టికెట్లు బుక్ చేస్తే జైలే!

**హైదరాబాద్, జూన్ 24 (నిఘా న్యూస్):** ప్రస్తుతం ఎక్కువమంది తమ ఐఆర్‌సీటీసీ ఐడీ ద్వారా ఆన్‌లైన్‌లో రైలు టికెట్లు బుక్ చేస్తున్నారు. ఒక్కోసారి బంధువులు, స్నేహితులకూ తమ ఐడీతో టికెట్లు తీసుకొని సాయం చేస్తుంటారు. ఉద్దేశం మంచిదే అయినప్పటికీ.. ఈ తరహా విధానాన్ని రైల్వేశాఖ తీవ్రంగా ఖండిస్తోంది. వ్యక్తిగత ఐడీతో ఇతరులకు టికెట్ బుక్ చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తోంది.జైలుశిక్షతోపాటు భారీ జరిమానా విధించబోతోంది. దీనికి సంబంధించి బుకింగ్ నిబంధనల్లో తీసుకొచ్చిన మార్పును స్పష్టంగా పేర్కొంది. రైల్వే చట్టం సెక్షన్ 143 ప్రకారం.. కేవలం అధికారిక గుర్తింపు పొందిన ఏజెంట్లు మాత్రమే థర్డ్ పార్టీ కింద టికెట్లు బుక్ చేసే అవకాశం ఉంది. వీరు మాత్రమే ఇతరులకు టికెట్ బుక్ చేస్తారు. ఈ నిబంధనను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబోతున్నారు. మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదంటే రూ.10వేల జరిమానా లేదంటే జైలుశిక్షతోపాటు జరిమానా రెండూ విధించే అవకాశం ఉంది.నిబంధనల ప్రకారం వ్యక్తిగత ఐడీతో కేవలం రక్త సంబంధీకులకు మాత్రమే ఇకనుంచి టికెట్లను బుక్ చేయాల్సి ఉంటుంది. ఆధార్‌తో లింకు చేసుకున్న వినియోగదారుడు నెలకు 24టికెట్లు, ఆధార్ లింకు లేకుండా అయితే 12టికెట్ల ను బుక్ చేసుకోవచ్చు. ఇది కూడా వినియోగదారుడితోపాటు అతడి కుటుంబీకులకే. వీరు కాకుండా స్నేహితులు, ఇతరులకు టికెట్ బుక్ చేస్తే రైల్వే చట్టం సెక్షన 143 నిబంధనను అతిక్రమించినట్లే. టికెట్ రిజర్వేషన్ వ్యవస్థలో దుర్వినియోగాన్ని కట్టడి చేసేందుకు, పారదర్శకత కోసమే రైల్వేశాఖ ఈ నిబంధన తీసుకు వచ్చింది. ఈ నిబంధనవల్ల చాలామంది వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కోబోతున్నారు. చాలామంది ఐఆర్ సీటీసీకి అధీకృత ఏజంట్లు అవకుండా తమ వ్యక్తిగత ఐడీతో ఇతరులకు కమీషన్ కింద టికెట్లు కొడుతున్నారు. ఈ తరహా చర్యలు పాల్పడేవారందరికీ రైల్వే శాఖ తీవ్ర షాక్ ఇచ్చింది. టికెట్లు కావాలంటే రిజర్వేషన్ కౌంటర్ కు, ఏజంట్ దగ్గరకు ఇకనుంచి వెళ్లాల్సి ఉంటుంది.

# ప్రజల సొమ్ముతో ప్యాలెస్ లు నిర్మించుకున్న జగన్

## టిడిపి నేతల ఆరోపణలు



**తిరుపతి, జూన్ 24 (నిఘా న్యూస్):** గత వైసిపి ప్రభుత్వం పాలనలో ప్రభుత్వ ఖజానాతో మాజీ సీఎం జగన్ కోటల నిర్మాణం చేపట్టి ప్రజాధనాన్ని దోచుకునేందుకు భారీ కట్టడాలను నిర్మించాలని తెలుగుదేశం పార్టీ నేతలు ఆరోపించారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, అధికార ప్రతినిధి ఊట్ల సురేందర్ నాయుడు, సీనియర్ నాయకులు వుకా విజయ్ కుమార్ మాట్లాడారు. చంద్రగిరి కోటను తలదన్నేలా వైసీపీ ప్రభుత్వంలో తన సొంత పార్టీ కార్యాలయాలను కోట్ల ఐదు రూపాయలు ప్రజాధనాన్ని కొల్లగొట్టి భారీ స్థాయిలో నిర్మాణాలు చేపట్టారని మండిపడ్డారు. మళ్లీ తమ అధికారంలోకి వస్తామని రిషికొండపై కుమార్ 500 కోట్ల రూపాయలు ప్రజాధనం వెచ్చించి భారీ నిర్మాణాలు చేపట్టారన్నారు. తిరుపతికి సమీపంలోని రేణిగుంట విమానాశ్రయం వద్ద భారీ స్థాయిలో పెద్ద నిర్మాణాలు చేపట్టారన్నారు. సుమారు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జగన్ నిర్మించిన అవినీతి కట్టడాలపై ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నిర్మాణాలకు రాంకీ సంస్థకు కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దోచి పెట్టారని, దానికి ఉపకారంగా సుమారు 46 ఎకరాల్లో నిర్మిస్తున్న భవనాలను వైసిపి నేత ఆళ్ల అయోధ్య రామ రెడ్డి నిర్మాణాలు చేపట్టారన్నారు. అలాగే చంద్రగిరిలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి పార్టీ కార్యాలయాన్ని నిర్మాణం చేపట్టారన్నారు.40 ఏళ్ల చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీకి తిరుపతిలో ఒక్క పార్టీ కార్యాలయం కూడా లేదని, కానీ ఐదేళ్ల వైసీపీ స్థానంలో ఇన్ని ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి పార్టీ కార్యాలయంలో నిర్మాణం చేపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. తిరుపతిలో నిర్మించిన మాస్టర్ ప్లాన్ రోడ్లు, టిడిఆర్ బండ్లు జరిగిన అవినీతిని వెలికి తీసి ప్రజలకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. మాస్టర్ ప్లాన్ రోడ్డు నిర్మాణంలో తలం పోగొట్టుకున్న బాధితులకు ఎన్డీఏ కూటమి అండగా నిలుస్తుందని ఆయన అన్నారు, తిరుపతిలో జరిగిన అవినీతిపై చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ప్రజాధనాన్ని వెలికి తెప్పిస్తామన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు చేజర్ల మనోహరా చారి,యశ్వంత్ రెడ్డి, ఎస్వీఎం శ్రీధర్, మునికృష్ణ జంగయ్య పాల్గొన్నారు.

# హొటల్లో పని చేసేవారు ఆరోగ్యంగా ఉండాలి

## పిఎస్4 లో మరోమారు తనిఖీలు నిర్వహించిన అధికారులు



**తిరుపతి, జూన్ 24 (నిఘా న్యూస్):** నగరంలోని పిఎస్4 హొటల్లో నగరపాలక సంస్థ, ఫుడ్ సేఫ్టీ అధికారులు కమిషనర్ అదితి సింగ్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం మరోమారు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ తిరుమల బైపాస్ రోడ్డు లోని పెరంబుర్ శ్రీ శ్రీనివాస హొటల్ పై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ నెల 20వ తేదీన తనిఖీ చేసి సీజ్ చేశామని అన్నారు. తనిఖీలు కనుగొన్న లోపాలను సరిదిద్దు కోవాల్సిందిగా నోటీసులు ఇచ్చామని అన్నారు. వారు హొటల్ నందు తనిఖీల్లో తెలిపిన లోపాలను సరిదిద్ది తిరిగి తెరుచుకునేందుకు అనుమతి సోమవారం కమిషనర్ అదితి సింగ్ ను కోరారని అన్నారు.ఈ మేరకు సోమవారం సాయంత్రం తమ సిబ్బందితో పాటు, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మద్దిలేటి తో కలిసి హొటలను తనిఖీ చేశామని అన్నారు. హొటల్లో వారు తగిన విధంగా లోపాలను సరిదిద్దుట గమనించి వారికి మరి కొన్ని సూచనలు చేశామని అన్నారు. వారు రెండు రోజులకు ఒక మారు పెస్ట్ కంట్రోల్ చర్యలు చేపట్టాలని, గోడలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, కిచెన్ నందు మూతలు కలిగిన పాత్రలు వాడాలని సూచించామని అన్నారు. డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలని, కోల్డ్ స్టోరేజ్ సరైన పద్ధతిలో అమలు చేయాలని, వంట మనుషులు, పనిచేయువారు ఎలాంటి అంటూ వ్యాధులు లేకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించి సర్టిఫికెట్లు పొందాలని పొందాలని సూచించమని అన్నారు.స్టాకు కొన్నప్పుడు, వినియోగించినప్పుడు స్టాక్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని నగరపాలక సంస్థ లైసెన్సులు ఫుడ్ లైసెన్సులు కనపడే విధంగా ఉంచాలని తెలిపామని అన్నారు. వినియోదారులకు నాణ్యమైన ఫుడ్ అందించాలని అన్నారు. నగరపాలక సంస్థ సిబ్బంది,ఫుడ్ సేఫ్టీ సిబ్బంది మరియు విజిలెన్స్ సిబ్బంది కలిసి ఫుడ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నామని, నగరంలో తనిఖీలు ముమ్మరం చేస్తామని అన్నారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిఎస్4 హొటల్ సీలు తీసి ఓపెన్ చేయడం జరిగిందని, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ హొటల్లో తీసిన ఆహార పదార్థాలు శాంపుల్స్ హైదరాబాదు నాచారం ల్యాబ్ కి వెళ్ళాయని, మూడు వారాల లోపల రిపోర్ట్స్ వస్తాయని, అందులో ఏమైనా లోపాలు ఉన్నట్లు వస్తే వారిపై కోర్టులో కేస్ వేస్తామని హెల్త్ ఆఫీసర్ తెలిపారు. ఆయన వెంట శానిటరీ సూపర్ వైజర్స్ చెంచయ్య, సుమతీ తదితరులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత



## తిరుపతి మున్సిపల్ కమిషనర్ అదితి సింగ్

**తిరుపతి, జూన్ 24 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఉద్దేశించి తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కమిషనర్ అదితి సింగ్ ప్రజల నుండి పిర్యాధులను, వినతులను స్వీకరించగా, మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన పిర్యాధులను, వినతులను కమిషనర్ స్వీకరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, అధికారులతో చర్చించి, సమస్యలను పరిశీలించి త్వరగా ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇవ్వడం జరిగింది. తిరుపతి మాజి ఎమ్మెల్యే సుగునమ్మ ఆధ్వర్యంలో కమిషనర్ ని కలిసి వినతిపత్రం అందజేస్తూ నగరంలోని నాలుగు అన్న క్యాంటిన్లను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రద్ది వున్న ప్రాంతాల్లో అదనంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని కోరడంతో, కమిషనర్ స్పందిస్తూ ఇప్పటికే మూడు అన్న క్యాంటీన్లు ఖాళీ చేయించడం జరిగిందని, మరో వారం లోపు మరో దానిని కూడా ఖాళీ చేయించి అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం సిద్ధం చేయిస్తామన్నారు. కార్పొరేటర్ నరసింహాచారి కమిషనర్ ను కలిసి కర్నాలవీధి రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద కస్తూరి భాయ్ సందు, పల్లివీధికి వెల్లేలా వంతెన నిర్మించేలా నిర్ణయించడం జరిగినా పనులు ప్రారంబించలేదని తెలపడంతో పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. ముఖ్యమైన పిర్యాధుల్లో కైకల చెరువు వద్ద బోరు పని చేయడం లేదని, తోపుడు బండ్ల వ్యాపారులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని, కొత్తపల్లి, తిమ్మినాయుడు పాళెం రెసిడెన్షియల్ అసోసియేషన్ వారు అర్జి ఇస్తూ తమ ప్రాంత సమస్యలు పరిష్కరించాలన్నారు. చెన్నారెడ్డి కాలనీలోని ప్రభుత్వ బాలికల హాస్టల్ కు నీటి సమస్య వుందని, ట్యాంకర్ ద్వారా ప్రతిరోజు నీటిని పంపాలని, నెహ్రూ నగర్ లో మూడు నెలలుగా తెలుగు గంగ నీరు రావడం లేదని, తిమ్మినాయుడు పాళెం నందు శ్మశానంలో సదుపాయాలు కల్పించాలని, అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజి సమస్యలు పరిష్కరించాలనే పిర్యాధులపై కమిషనర్ అదితి సింగ్ స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, కె.ఎల్.వర్మ, డిప్యూటీ సిటీ ప్లానర్ బాల సుబ్రమణ్యం తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆలయంపై ఏనుగుల దాడి



**పెద్దపంజాణి, జూన్ 24 (నిఘా న్యూస్):** చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గ పరిధిలోని పెద్దపంజాని మండలం కోగిలేరు పంచాయతీ సమీపంలోని శ్రీజలకంటేశ్వర స్వామి ఆలయంపై ఆదివారం రాత్రి ఏనుగులు దాడి చేశాయి.ఈదాడిలో గది గోడలు, ఆలయానికి అమర్చిన ఇనుప గేటును ధ్వంసం చేశాయని దేవాలయ నిర్వాహకులు తెలిపారు. ఇందులో సుమారు 30 వేల రూపాయల ఆస్తినష్టం వాటిల్లిందని తెలిపారు.గత 15 రోజుల మునుపు సమీప గ్రామాల్లోని రైతుల పంటలపై ఇదే తరహాలో దాడులు జరిగాయని,కావున అటవీశాఖ అధికారులు స్పందించి ఆలయం వైపు ఏనుగులు రాకుండా నివారణా చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## పెద్ద దిక్కంటూ జీవన్ రెడ్డికి మంత్రి శ్రీధర్ బాబు బుజ్జగింపులు



**హైదరాబాద్, జూన్ 24 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి బుజ్జగింపులు కొనసాగుతున్నాయి. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. అంతేగాక, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారంటూ ప్రచారం జరిగింది. వెంటనే అప్రమత్తమైన కాంగ్రెస్.. ఆయనను బుజ్జగించే పనిలో పడింది. మొదట ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్.. జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకుని ఆయణ్ని బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఎలాంటి తొందరపాటు నిర్ణయం తీసుకోవద్దని వారు కోరినట్లు సమాచారం. ఆ తర్వాత మంత్రి శ్రీధర్ బాబు రంగంలోకి దిగారు. హైదరాబాద్ నుంచి జగిత్యాలకు వచ్చి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

ఎలాంటి పరిస్థితుల్లో ఎమ్మెల్యే సంజయ్‌ను పార్టీలో చేర్చుకోవాల్సి వచ్చిందనే అంశాలపై జీవన్‌రెడ్డికి మంత్రి శ్రీధర్ బాబు.. సావధానంగా వివరించినట్లు తెలిసింది. మంత్రి శ్రీధర్‌బాబు రాక గురించి తెలియగానే పెద్దసంఖ్యలో జీవన్‌రెడ్డి ఇంటికి చేరుకున్నకాంగ్రెస్ కార్యకర్తలు పెద్దపెట్టున నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. 'మేమందరం కూడా ఆదివారం జరిగిన ఎమ్మెల్యే సంజయ్ పార్టీ చేరిక విషయంలో పెద్దలు జీవన్‌రెడ్డి మనస్థాపానికి గురయ్యారని తెలుసుకున్నాం. అందుకే మేమంతా వచ్చి ఆయణ్ని కలిశాం. రాబోయే కాలంలో కూడా కాంగ్రెస్ పక్షాన నిలిచి, పెద్ద దిక్కుగా జీవన్‌రెడ్డి ఉండాలని కోరుకుంటున్నాం' అని తెలిపారు. జీవన్ రెడ్డి అసంతృప్తిని తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, సీఎం రేవంత్, దీపాదాస్ మున్షి, మల్లిఖార్జున ఖర్గే దృష్టికి తీసుకెళ్తామని శ్రీధర్ బాబు తెలిపారు. జీవన్ రెడ్డి సీనియర్ నేత అని, ఆయనకు హామీ ఇచ్చేంత పెద్దవారిమి కాదని మంత్రి అన్నారు.


మరోవైపు, 40 ఏళ్లుగా పార్టీలో ఉన్న తనకు కనీసం సమాచారం లేకుండా బీఆర్ఎస్ నేతను పార్టీలో చేర్చుకోవడంతో తాను తీవ్ర మనస్థాపానికి గురయ్యానని జీవన్?రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంపై అనుచరులతో సమాలోచనలు చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి ఈ వ్యవహారాన్ని తీసుకెళ్తామన్నారు. జీవన్ రెడ్డి రాజీనామా చేయబోతున్నారన్న విషయం తెలియగానే కాంగ్రెస్ అనుచరులు ఆయన ఇంటి వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. మరోవైపు, కాంగ్రెస్ అధిష్టానం సూచనలతో నేతలు, మంత్రులు జీవన్ రెడ్డిని కలిసి తొందరపడవద్దని కోరారు. పార్టీ నియమ నిబంధనల్ని పాటిస్తానని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి చెప్పారు.

## వాలంటీర్లకు ఏపీ సర్కార్ భారీ షాక్.. !

**అమరావతి, జూన్ 24 (నిఘా న్యూస్):** ఏపీలో వాలంటీర్లకు ఇవాళ భారీ షాక్ తగిలింది. రాష్ట్రంలో దాదాపు 2.67 లక్షల మంది వాలంటీర్లను గత వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల పంపిణీ పేరుతో 5 వేల జీతానికి నియమించింది. దీంతో రాష్ట్రంలో ఎమ్మెల్యేలను మించి పోయి పథకాల లబ్దిదారుల ఎంపికతో పాటు అన్ని విషయాల్లోనూ తమ ప్రతాపం చూపించారు. దీనిపై గతంలో విపక్షంలో ఉన్నప్పుడు కూటమి పార్టీలన్నీ విమర్శలు చేసేవి. కానీ ఎన్నికలకు వచ్చే సరికి మాత్రం వాలంటీర్ల వ్యవస్థ కొనసాగిస్తామని హామీ ఇచ్చాయి. వాలంటీర్లకు జీతం 10 వేలకు పెంచుతామని కూడా హామీ ఇచ్చాయి. కానీ ఇవాళ తొలి కేబినెట్ భేటీలో మాత్రం షాకిచ్చాయి. ఇవాళ జరిగిన కూటమి ప్రభుత్వ తొలి కేబినెట్ భేటీలో రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీకి వాలంటీర్లకు బదులుగా సచివాలయాల సిబ్బంది సేవల్ని వాడుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. సచివాలయ సిబ్బంది ద్వారా ప్రతీ నెలా పెన్షన్లు ఇప్పించబోతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. తద్వారా వాలంటీర్లకు పింఛన్ల పంపిణీ నుంచి విముక్తి కల్పించినట్లయింది. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు పెన్షన్లను పంపిణీ చేసిన వాలంటీర్లను కూటమి ప్రభుత్వం ఆ పని నుంచి తప్పించింది. ఇదే అంశంపై సమాచార మంత్రి పార్ధ సారధిని కేబినెట్ భేటీ తర్వాత అడిగితే వాలంటీర్లను ఎలా ఉపయోగించుకోవాలో ప్రభుత్వం ఆలోచన చేస్తుందంటూ సమాధానం ఇచ్చారు. ప్రస్తుతానికి జూలై 1న పెన్షన్ల పంపిణీ బాధ్యత మాత్రం సచివాలయ సిబ్బందికి ఇచ్చిన్నట్లు తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తారా లేదా అనే దానిపై మాత్రం ఇవాళ కేబినెట్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో భవిష్యత్తులో వీరి కొనసాగింపు, జీతాల పెంపుపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

ఇప్పటికే గత వైసీపీ ప్రభుత్వంలో లక్ష మంది వాలంటీర్ల వరకూ రాజీనామాలు చేశారు. ఎన్నికల సమయంలో వైసీపీకి అనుకూలంగా పనిచేసేందుకు వీలుగా ఆ పార్టీ నేతలు వాలంటీర్లతో బలవంతంగా రాజీనామాలు చేయించారు. వీరిలో కొందరు స్వచ్ఛందంగానే బాధ్యతలు వదులుకుని వెళ్లిపోయారు. ఇప్పుడు అలాంటి వారంతా తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీంతో టీడీపీ మంత్రులు ఈ మధ్య మీతో రాజీనామాలు చేయించిన వారిపై కేసులు పెట్టి రావాలని సూచించారు. దీంతో వీరు మంత్రులు చెప్పినట్లుగా వైసీపీ నేతలపై పోలీసు స్టేషన్లలో భారీగా ఫిర్యాదులు కూడా చేశారు.

# మాజీ ఎంపీటీసీ దారుణహత్య



- కళ్లలో కారంచల్లి కర్రలతో కొట్టి డంపింగ్ యార్డులో పూడ్చివేత
- పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు
- పరారీలో మరో నలుగురు
- హత్యకు భూవివాదాలే కారణమంటున్న పోలీసులు

**ఘట్‌కేసర్, జూన్ 24 (నిఘా న్యూస్):** ఘట్ కేసర్‌లో ఈ నెల 15న అదృశ్యమైన మాజీ ఎంపీటీసీ గడ్డం మహేష్ మిస్టరి వీడింది. భూవివాదంలో జోక్యం చేసుకుని తమ ఆస్తిని కాజేసేందుకు యత్నిస్తున్నాడని కక్ష పెంచుకున్న ప్రత్యర్థులు ఘట్ కేసర్ మాజీ ఎంపీటీసీ, మేడ్చల్ జిల్లా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం మహేష్ ను దారుణంగా హత్య చేశారు. సంచలనం సృష్టించిన దారుణ హత్య ఘటన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం ఘట్ కేసర్ పట్టణం అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన మాజీ ఎంపీటీసీ గడ్డం మహేష్ రియల్ వ్యాపారి. అదే కాలనీకి చెందిన శ్రీనివాస్ అలియస్ చిన్న(36), కడపొల్ల ప్రవీణ్(24)ల మద్య ఇటీవల భూవివాదం నెలకొంది. తాము కబ్జాలో ఉన్న ప్లాట్లను రిజిష్టర్ చేయించుకుని కోర్టు ద్వారా స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నాడని కక్ష పెంచుకున్నారు. ఎలాగైనా అందమొందించి ఆస్తిని కాపాడుకోవాలని స్కెచ్ వేసుకున్నారు. ఘట్ కేసర్‌లోని బైపాసు రోడ్డులో ఉన్న గడ్డం మహేష్ కు సంబంధించిన రియల్ ఎస్టేట్ కార్యాలయంలో ఈ నెల 14న రాత్రి అంతమొందించాలి ప్లాన్ చేసుకొని రాజీ చేసుకుందామని చెప్పి ఆఫీసుకు రావాలని కోరారు. తాను సిటీలో ఉన్నందున రాలేక పోతున్నట్లు చెప్పటంతో 15న ఉదయం ఆఫీసు రావాలని కోరారు. ఈ నెల 15న ఉదయం 9.00 గంటలకు రియల్ ఎస్టేట్ ఆఫీసు కు చేరుకున్న మహేష్ లోపలికి వెళ్లిన వెంటనే ప్లాన్ ప్రకారం వెంట తెచ్చుకున్న కారం పొడిని కళ్లలో కొట్టారు. విషయం గ్రహించి తప్పించుకునేందుకు యత్నించే లోపే కర్రలతో తలపై కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. చనిపోయాడని నిర్ధారించకున్న తర్వాత షట్టర్ మూసి వెళ్లిపోయారు. రాత్రికి మరల వచ్చి అతని కారులోనే కొండాపూర్ శివారులో ఉన్న డంపింగ్ యార్డులో జేసీబీ తో గుంత తీసి పాతిపెట్టారు. నాలుగు రోజులు అయిన ఇంటి నుండి వెళ్లిన తన అన్న తిరిగి రాలేదని అతని తమ్ముడు విఠల్ ఈ నెల 20న ఘట్ కేసర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టడంతో పాటు సీసీ ఫుటేజీలు, అతనికి వచ్చిన ఫోన్ కాల్ లీస్టు ఆధారంగా వివరాలు సేకరిస్తున్నట్లు తెలుసుకున్న నిందితులు మల్కాజిగిరి డీసీపీ పద్మజా రెడ్డి వద్ద ఆదివారం రాత్రి లొంగిపోయారు. హత్య చేసిన తీరును చెప్పి నేరం ఒప్పుకున్నారు. విషయం తెలుసుకున్న ఘట్ కేసర్ ఇన్ స్పెక్టర్ ఎస్ సైదులు దర్యాప్తు ముమ్మరం చేసి మర్డర్ చేసిన ఇద్దరు నిందితులతో పాటు పూడ్చివేత వరకు పాల్గొన్న మరో నలుగురు నిందితుల వివరాలను సేకరించి రాత్రికి రాత్రే రంగంలోకి దిగారు. హత్య చేసిన నిందితులను అదుపులోకి తీసుకుని వారికి సహకరించి ఇద్దరు, శవాన్ని జేసీబీతో పాతిపెట్టేందుకు సహకరించిన మరో ఇద్దరిని అరెస్టు చేసేందుకు బృందాలను ఏర్పాటు చేశారు. నిందితులను డంపింగ్ యార్డుకు తీసుకువెళ్లి స్థలాన్ని గుర్తించి సోమవారం ఉదయం స్థానిక డిప్యూటీ తాసీల్దార్ సందీప్ రెడ్డి సమక్షంలో పంచనామ జరిపి గాంధీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మహేందర్ రెడ్డి వైద్య బృందం సభ్యులు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం శవాన్ని బంధువులకు అప్పగించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

### మృతుని బంధువుల ధర్నా

హత్యకు గురైన గడ్డం మహేష్ బంధువులు ఎదులాబాద్ రోడ్డు లోని హత్యకు పాల్పడిన నింధితుల ఇంటి ముందు దర్నకు దిగారు. క్రూరంగా హత్య చేసి పాతిపెట్టిన నింధితులను వెంటనే ఆరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే హత్యకు పాల్పడ్డారని, హత్య వెనుక స్థానిక నాయకుల హస్తం ఉందని లోతుగా దర్యాప్తు దోషులను శిక్షించాలన్నారు. మహేష్‌ను హత్య చేసిన నింధితులను తమకు అప్పగించాలని పట్టుపట్టారు. పోలీసులు జోక్యం చేసుకుని చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు.

# అసంపూర్తిగా మంత్రితో జూడాల చర్చలు

## కొనసాగుతున్న జూనియర్ డాక్టర్ల సమ్మె



**హైదరాబాద్, జూన్ 24(నిఘా న్యూస్):** తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ జూనియర్ డాక్టర్లు జూడాలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సోమవారం వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహంతో జూడాలు చర్చలు జరిపారు. అయితే, ఈ చర్చలు అసంపూర్తిగా ముగిశాయని జూడాలు వెల్లడిరచారు. కొన్ని అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించారని, మరి కొన్ని అంశాలపై మరోసారి చర్చించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆయా అంశాలపై ప్రతిపాదనలను మంత్రి ఉన్నతాధికారులకు పంపించినట్లు జూడాలు తెలిపారు. వైద్యుల భద్రత గురించి మంత్రి ఆలోచిస్తామన్నారని, స్టైఫండ్‌కు గ్రీన్‌ఛానల్‌పై మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు జూడాలు తెలిపారు. సమ్మె కొనసాగింపుపై రాష్ట్రస్థాయి జూడాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని, అప్పటి వరకు సమ్మె యథాతథంగా కొనసాగిస్తామని చెప్పారు. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి ప్రతినెలా స్టైపెండ్ చెల్లింపు, సూపర్ స్పెషాలిటీ సీనియర్ రెసిడెంట్‌లకు రూ.1.25 లక్షల గౌరవ వేతనం, వైద్యకళాశాలలో పెంచిన 15 శాతం సీట్లలో ఏపీ విద్యార్థులకు అవకాశం ఇవ్వకూడదని, వైద్యులపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలనే పలు డిమాండ్లతో జూడాలు సమ్మె చేస్తున్నారు. ఈ సమావేశంలో జూడాలు పలు డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. మరి కొన్ని అంశాలపై మరోమారు చర్చించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆయా అంశాలపై ప్రపోజల్స్ ఉన్నతాధికారులకు పంపిచినట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతానికి సమ్మె యథాతథంగా కొనసాగిస్తామని జూడాలు తెలిపారు.

# పాటు కాలువను కబ్జా నుండి కాపాడండి

## కొత్తూరు గణపతి కాలనీ వాసుల వినతి



**షాద్‌నగర్/కొత్తూరు, జూన్ 24 (నిఘా న్యూస్):** కొత్తూరు మున్సిపాలిటీలోని గణపతి కాలనీ పక్కనే ఉన్న పాటు కాలువను కొందరు కబ్జా చేశారని, పాటు కాలువను పరిరక్షించాలని కోరుతూ కొత్తూరు మున్సిపల్ కమిషనర్ కు కాలనీ వాసులు పిర్యాదు చేశారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు గ్రామ పంచాయితీగా ఉన్న సమయంలో సర్వేనెంబర్ 19, 20 లలో డిటిసిపి అప్రూవ్ లేఔట్ ఏర్పాటు చేశారు. లేఅవుట్ ఏర్పాటు చేసి కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని గణపతి నగర్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయమై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదని వారు పేర్కొన్నారు. పాటు కాలువ కబ్జాకు గురి కావడంతో ప్రతి ఏడాది వర్షాకాలంలో వర్షపు నీరు ఆ పాటుకాలవ ద్వారా కాశన్న కుంట చెరువులోకి వెళ్లకుండా ఇళ్ల మధ్యకు రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ విషయమై స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శివ చారితో పాటు టి రవి జంగల్ రంజిత్ సాగర్ అనిల్ రాఘవేందర్ యాదవ్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పేరు చెప్పి..

## అవినీతికి పాల్పడితే సమాచారం ఇవ్వండి

## ఎమ్మెల్యే సతీమణి పులివర్తి సుధా రెడ్డి




**చంద్రగిరి, జూన్ 24(నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు. మనం చేసిన పలు పోరాటాల ఫలితమే ఈ విజయానికి కారణం. పులివర్తి నాని కుటుంబ సభ్యుల పేరు చెప్పి ఉద్యోగాలు, ట్రాన్స్ఫర్ ల పేరుతో ఎవరైనా అవినీతికి పాల్పడితే మాకు సమాచారం ఇవ్వగలరు. అవినీతి రహిత పరిపాల అందించడమే పులివర్తి నాని ధ్యేయం. చంద్రగిరి నియోజకవర్గంలో అవినీతికి పాల్పడ్డ ప్రతి అధికారి వివరాలు మా దగ్గర ఉన్నాయి. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి మా బాధ్యత గ్రామాలలో తెలిపిన ప్రతి సమస్యకు పులివర్తి నాని పరిష్కరిస్తారని పులివర్తి సుధారెడ్డి తెలిపారు.

# విద్యా వ్యాపారాన్ని పెంచి పోషిస్తున్న ప్రభుత్వం

## అధిక ఫీజులతో చితికిపోతున్న మధ్యతరగతి కుటుంబాలు




**ఎటపాక, జూన్ 24 (నిఘా న్యూస్):** ప్రవేట్ స్కూల్ యాజమాన్యం ఫీజుల పేరిట అడ్డగోలు దోపిడీకి తెరలేపాయి. డబ్బే ధ్యేయంగా తల్లిదండ్రులను పిల్చి పిప్పి చేస్తున్నాయి. ఎటపాక మండల పరిధిలోని కొన్ని ప్రైవేట్ స్కూల్ల యజమాన్యాలకు ఫీజుల యవ్వారం వ్యాపారం లాగా తయారయింది. అడ్డగోలుగా ఫీజులు పెంచి జేబులు ఖాళీ చేస్తున్నారు. ఫీజులతో పాటు వెరేగా నోట్ బుక్స్ షూస్ యూనిఫామ్ రవాణా ఫీజుతో సంబంధం లేకుండా చెల్లించాల్సిన సోమ్ము ఇంకా అధనం. యూనిపామ్ షూస్ నోట్ బుక్స్ వారు దగ్గరే కొనాలని హుకుం జారీ చేస్తారు. ఇది ఇలా ఉంటే ఎటపాక మండల పరిధిలోని ప్రైవేట్ స్కూల్లు ప్రతి ఏడాది ఇలా ఫీజులు పెంచుకుంటూ పోతే తమ పిల్లల్ని బాగా చదివించాలన్న తల్లిదండ్రులకు ఫీజుల చెల్లింపులో తిప్పలు తప్పడం లేదని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. మారిన సామాజిక పరిస్థితుల్లో అప్పు చేసైనా తమ పిల్లలను మంచి విద్య అందించాలని ఉన్న పరిస్థితుల్లో పిల్లల తల్లిదండ్రులు తపన పడుతున్నారు. ఎల్ కేజీ చదవాలంటే 35వేలు చెలించాలట. ఇలా ఉంది ప్రవేట్ స్కూళ్ల యజమాన్యాల వ్యాపారం. అసలు మండల పరిధిలోని ప్రవేట్ స్కూల్ల యజమాన్యాలు ప్రభుత్వం నిబంధనలు రూపొందించిన ప్రయోజనం లేకుండా పోతుందని పలువురు మండి పడుతున్నారు. విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలు ఆరోపణలు వినపడుతున్నాయి. ఆ స్కూల్ల యజమాన్యాల దగ్గర విద్యాశాఖ అధికారులు మాములు తీసుకొని మీరు ఫీజులు ఎంతైనా పెంచండి అన్న రీతిలో అధికారులు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. కావున ఉన్నత అధికారులు స్పందిస్తారా లేదా అనేది వేచి చూడాలి.

# రాయవరంలో స్టాప్ డయేరియా కార్యక్రమం



**అనకాపల్లి, జూన్ 24(నిఘా న్యూస్):** ఎస్. రాయవరం ఎంపీడీవో సమావేశ మందిరంలో స్టాప్ డయేరియా అనే నినాదంతో ఎంపీడీవో ఈవోపీఆర్ డి.సత్యనారాయణ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీరాజ్ శాఖ నీటిపారుదల శాఖ మండల అధికారి, వైద్య ఆరోగ్య శాఖ నుంచి పెనుగొ ల్లు మెడికల్ ఆఫీసర్, డాక్టర్ రాజేశ్వరి,సర్వసిద్ధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. వాసంతి,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి శాఖ సిబ్బంది సచివాలయం పరిధిలో క్లోరినేషన్ చేయాలని ఆదేశించారు.






# ఇద్దరు వ్యక్తుల అదృశ్యం కేసులో ఒకరి మృతి

## పరారీలో మరో వ్యక్తి, పోలీసులకు సవాల్ గా మారిన హత్య కేసు



**నాగార్జునసాగర్, జూన్ 24 (నిఘా న్యూస్):** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక హిల్ కాలనీలో శనివారం అర్ధ రాత్రి ఇద్దరు వ్యక్తులు అదృశ్యమైన ఘటనలో ఒక వ్యక్తి హత్యకు గురై మృతిచెందిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే హిల్ కాలనీలో నూతనంగా ప్రారంభించిన ఒక పాఠశాలలో భవన నిర్మాణానికి సంబంధించి పని చేస్తున్న ఇద్దరు వ్యక్తులు శనివారం రాత్రి అదృశ్యమైన ఘటన తెలిసిందే. అయితే స్థానికుడైన రహమాన్ ఎలక్ట్రీషియన్‌గా నూతన భవన నిర్మాణంలో పనిచేస్తుండగా అదే భవనం సముదాయ మైదాన భూమిలో సోమవారం మృత దేహంగా కనిపించడం స్థానికులను కలచి వేసింది. దీనితో పోలీసులు రెవిన్యూ అధికారులతో పంచానామా నిర్వహించి భూమిలో పాతిన మృతదేహన్ని బయటకు తీశారు. రెహమాన్ మృతికి గల కారణం రాజమండ్రి నుంచి వచ్చిన ఒక గుర్తు తెలియని వ్యక్తి అక్కడ రెహమాన్ తో కలసి పనిచేస్తుఉండగా వారిద్దరి మధ్య రాత్రి సమయంలో వాధోపవాదనలు జరిగి ఉండవచ్చునని దానితో అతను రహమాన్ ను హత్య చేసి మృతదేహాన్ని అక్కడే భూమిలో పాతిపెట్టి పారిపోయి ఉంటాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనితో పోలీసులు దీనిని హత్య కేసుగా నమోదు చేసి ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తుంది. హత్యకు గురై మరణించిన వ్యక్తి తరపు కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగి నిరసన వ్యక్తం చేయడంతో భవన యజమాని వారికి పది లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించడంతో వారు ధర్నాను విరమించారు. అయితే హత్యచేసిన గుర్తు తెలియని వ్యక్తి ఎటు వెల్లా డనేది మిస్టరీగా మారింది. పోలీసులు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా కమలా నెహ్రు ఆసుపత్రికి తరలించారు.

# తల్లిదండ్రులపై దాడికి దిగిన శ్రీ చైతన్య పాఠశాల



- చౌటుప్పల్ లో శ్రీ చైతన్య స్కూల్ సీజ్
- విద్యార్థుల రక్తం తాగుతున్న విద్యాసంస్థలు
- బీసీ విద్యార్థి సంఘం మహిళ స్టేట్ ప్రెసిడెంట్ కోటేశ్వరి



**చౌటుప్పల్, జూన్ 24(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో విచ్చలవిడిగా పర్మిషన్ లేకుండా స్కూలు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలన్న బీసీ సంఘం నాయకులు. చౌటుప్పల్ టౌన్‌లో ఉన్న శ్రీ చైతన్య స్కూల్‌కు పర్మిషన్ లేకుండా బుక్కుల అమ్ముతూ క్లాసులు నిర్వహిస్తున్నారు. అడ్మిషన్ల పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుంచెల్లి 10వేలు వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఈ విషయాన్ని బీసీ విద్యార్థి సంఘం నాయకులు తెలుసుకొని పర్మిషన్ లేకుండా బుక్కులు ఎలా అమ్ముతున్నారని అడుగుతే శ్రీ చైతన్య విద్యాసంస్థల మనుషులు బిసి సంఘం నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులపై దాడికి దిగడంతో ఘర్షణ వాతావరణం నెలకుంది. అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిలో విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ బీసీ విద్యార్థి సంఘం మహిళ స్టేట్ ప్రెసిడెంట్ కొండే కోటేశ్వరి లను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తీసుకుపోయారు.

డీఈవో నారాయణరెడ్డికి బీసీ సంఘం విషయం తెలియజేస్తే ఎంఈఓ నాగేశ్వర్ రెడ్డిని పంపి శ్రీ చైతన్య స్కూల్‌కు సీల్ విధించడం జరిగింది. బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లాలో ప్రవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల రక్తం తాగుతున్నారు. బుక్ ఫీజ్ అని బడి ఫీజు అని బస్సు ఫీజు అని ట్యూషన్ ఫీజ్ అని డొనేషన్ ఫీజ్ అని ప్రైవేట్ విద్యాసంస్థలు దోచుకుంటున్నారు. స్కూల్లో ఎలాంటివి అమ్మొద్దని గైడ్ లైన్స్ ఉన్న అవి పెడచెవిన పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు.

పేదల సొమ్మును 2005ఫీజు నియంత్రణ చట్ట అమలులో ఉన్న అవన్నీ పట్టించు కోకుండా విద్యార్థుల రక్తం తాగుతున్నారు. అలాంటి ప్రైవేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నియమించి ప్రభుత్వ స్కూల్లో మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమలు తీసుకొచ్చి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం మహిళా స్టేట్ ప్రెసిడెంట్ కొండే కోటేశ్వరి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట నాగరాజు ముదిరాజ్ సురేందర్, విష్ణుమూర్తి మల్లేశ్వరి మానస తదితరులు పాల్గొన్నారు.




# సైకెల్ పై పార్లమెంటుకు విజయనగరం ఎంపీ

**న్యూఢిల్లీ/శ్రీకాకుళం, జూన్ 24 (నిఘా న్యూస్):** విజయనగరం పార్లమెంట్ స్థానం నుండి అత్యధిక మెజారిటీతో గెలుపొంది, నేడు న్యూఢిల్లీ పార్లమెంట్‌లో ప్రమాణస్వీకార మహెూత్సవానికి వినూత్నంగా సంప్రదాయ దుస్తులు ధరించి, సైకిల్ పైన ఎంపీ క్వార్టర్స్ నుండి పార్లమెంటుకు విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు వెళ్లారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ సైకిల్ తొక్కడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని కాలుష్యాన్ని కూడా తగ్గించవచ్చని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎంపీలు అందరితో కలిసి శ్రీకాకుళం ఎంపీ, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అప్పల నాయుడుకి అభినందనలు తెలిపారు. ఈ సంఘటనను పరిసర ప్రాంతాల ప్రజలు ఆసక్తికరంగా చూసారు. భవిష్యత్తులో తెలుగు ప్రజల సమస్యలపై పార్లమెంటులో పోరాడి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ప్రజలు కోరారు.


Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com